



మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో కొనసాగుతున్న తరగతులు

సెలవుల్లోనూ విద్యాబోధన

మోమిన్‌పేట్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించినా మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు ప్రాక్టీస్ పేరుతో ఆదివారం పాఠాలు బోధించారు. సంక్రాంతి సెలవులు ఇవ్వకుండా పాఠశాల యాజమాన్యం ఇష్టానుసారంగా పాఠశాలను కొనసాగించడం ఏంటనీ పలువురు ప్రశ్నించారు. సెలవులు ఉన్నా ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నిస్తే సిలబస్ పూర్తి కాలేదని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై ఓ జర్నలిస్టు వెళ్లి తరగతులు ఎందుకు నిర్వహిస్తున్నారని అడిగితే మా ఇష్టం నిర్వహిస్తాం, ఏం చేసుకుంటారో చేసుకోండని సమాధానం ఇవ్వడం గమనార్హం.

సంక్రాంతికి సొంతూళ్లకు..

- కిక్కిరిసిన రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు
- హైదరాబాద్ - వరంగల్ హైవేపై పెరిగిన వాహనాల రద్దీ



ఘట్‌కేసర్‌లోని బైపాస్ చౌరస్తాలో ప్రయాణికుల రద్దీ



ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు

సంక్రాంతి పండుగ సెలవులు రావడంతో జనాలు కుటుంబాలతో సహా సొంతూళ్లకు ప్రయాణమయ్యారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు జనాలతో కిటకిటలాడాయి. ప్రైవేటు వాహనాలు సైతం సరిపోలేదు. హైదరాబాద్ శివారులో నివాసం ఉంటున్న జనాలు మూడు రోజులుగా ఊళ్లకు వెళ్తుండడంతో రోడ్లపై రద్దీ పెరిగింది. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఘట్‌కేసర్‌లోని బైపాస్ చౌరస్తా ప్రయాణికులతో కిటకిటలాడుతున్నది.. అదివారం వరంగల్ వైపునకు వెళ్లే బస్సులు, రైళ్లు, ఆటోలు, లారీలు, టెంపోలు ప్రయాణికులతో కిక్కిరిసి వెళ్లాయి.

ఘట్‌కేసర్, జనవరి 12(ఆంధ్రజ్యోతి)

నేడు మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి జయంతి



వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 106వ జయంతిని ఈనెల 13వ తేదీన సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు మర్రి రవీందర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ రాక్ గార్డెన్‌లో ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయని, ఈ సందర్భంగా చెన్నారెడ్డి సార్మక స్థలం వద్ద భజనలు, పూలతో నివాళులు అర్పించే కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఉదయం 7.45 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీఅనంత పద్మనాభ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ కళాశాల ఆవరణలో చెన్నారెడ్డి జయంతిని వాకర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.గోవర్ధన్‌రెడ్డి, ఎండీ తస్వర్ అలీ తెలిపారు.



ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

సైనిక్‌స్కూల్‌లో ప్రత్యేక కోటాను కేటాయించాలి

మేడ్చల్‌టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆద్రప్రదేశ్ రాష్ట్రంలోని సైనిక్‌స్కూల్‌లో తెలంగాణ విద్యార్థులకు ప్రత్యేకంగా కోటా కేటాయించాలని కోరుతూ ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందించారు. కోరకొండ, కనికిరి సైనిక్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థులకు స్థానికేతరులుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. స్పందించిన ఈటల కేంద్ర హోంశాఖ దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ కోసం సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొర్వి పోచయ్య, నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 26న నాలుగు కార్యక్రమాలకు శ్రీకారం

గ్రామ, వార్డు సభల్లో లబ్ధిదారుల ఎంపిక

రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ



పేదలకు పండగొచ్చింది

సంక్షేమ పథకాల అమలుకు ముహూర్తం ఖరారు

పేదలకు పండగొచ్చింది. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతు భరోసాతోపాటు ఇందిరమ్మ ఇండ్లు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీకి ముహూర్తం ఖరారు చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 26న ఈ పథకాలకు శ్రీకారం చుట్టనుంది. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు జరిగే గ్రామ, వార్డు సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దీని కోసం అనుసరించాల్సిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో శనివారం సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు జిల్లా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు.

వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.12 వేల వంతున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 2,88,834 మంది రైతులకు రూ.322.17 కోట్లు రైతుబంధు సాయం అందించారు. జిల్లాలో రైతు భరోసా సాయం కోసం ఏడాది క్రితం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో 1,54,239 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు సాయం అందగా, కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూములకే అందించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించేందుకు

మిగతా 6వ పేజీలో...

కల సాకారం

ఎంతో కాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదల కల త్వరలో సాకారం కానుంది. అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం జిల్లాలో 2,41,179 రేషన్ కార్డులు ఉండగా, వీటిలో 8,09,218 మంది సభ్యులు ఉన్నారు. జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల కోసం 40 వేల మంది దరఖాస్తు చేసుకోగా, 10 మందికి పైగా రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటున్నది. గ్రామ, వార్డు సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రజల ఆమోదం పొందిన తర్వాత కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు.



గ్రామ, వార్డు సభలకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుంచి 24 వరకు పంచాయతీ పరిధిలో గ్రామ సభలు, మున్సిపల్, పట్టణాల్లో వార్డు సభలను పక్కాగా నిర్వహించి, పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ నుంచి జూమ్ మీటింగ్‌లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టాపాసు పుస్తకాలు కలిగిన రైతులకు వానాకాలయం, యాసంగి సీజన్లకు కలుపుకొని ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనుందని తెలిపారు. భూ భారతి(ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకానికి అర్హులను గుర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం, కాని భూములను నిర్ధారించాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, మండల వ్యవసాయయాధికారి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 20వ తేదీ లోపు క్షేత్ర స్థాయి పర్యనలు ముగించాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు రూ.12 వేలకు సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు, క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. రేషన్ కార్డుల జారీలో క్షేత్రస్థాయి పరిశీలన ఉండాలన్నారు. పాత కార్డుల్లో మార్పులు, చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలన్నారు. గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. గ్రామ సభల నిర్వహణ గురించి రెండు రోజుల ముందే సమాచారం అందించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, డీఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

కొడంగల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ త్వరగా చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కళా మండలి అధ్యక్షుడు అశోక్ అన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టే లక్ష డప్పులు, వేయి గొంతుకల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొడంగల్ మండలంలోని అన్నారం, రుద్రారం, చిట్లపల్లి, చిన్ననందిగామ గ్రామాల్లో ఆదివారం మాదిగల చైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆనంద్, ఎంఎస్‌పీ మేడ్చేల్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున్, కళాకారుడు స్వామి, జిల్లా అధికార ప్రతినిధి ప్రకాశ్, కార్యదర్శి ఆర్.అంజి, ఉపాధ్యక్షుడు మల్కప్ప, నాయకులు దస్తప్ప, సుభాష్, మహేందర్, మధు, అశోక్ తదితరలు పాల్గొన్నారు.

పండగ పూట.. ధరల మంట



నింగినంటిన నిత్యావసరాలు

- కాగుతున్న నూనెలు
- ఘాటెక్కిన అల్లం వెల్లుల్లీ
- బెంబేలెత్తుతున్న సామాన్యుడు
- రేట్లను నియంత్రించాలంటున్న మధ్యతరగతి కుటుంబాలు



పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతికి వారం రోజుల ముందు నుంచే ప్రతీ ఇంట్లో పిండివంటలు ఘుమఘుమలాడుతుంటాయి. నిరుపేదలైనా తమ స్థాయి మేరకు చకినాలు, అప్పాలు, తదితర వంటకాలు చేసుకుంటుంటారు. ఈ సారి అతివృష్టి, అనావృష్టికితోడు ఎడాపెడా పెరిగిపోతున్న ధరలు పేదింట్లో పొయ్యి వెలిగే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుత మార్కెట్‌లో సరుకుల ధరలు చూస్తే సామాన్యుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. నింగినంటిన ధరలతో పేద, మద్యతరగతి కుటుంబాలు సరదాగా సంక్రాంతి పండుగను జరుపుకునే పరిస్థితులు లేవు. ఈ ధరలతో పండగకు అవసరపడే నిత్యావసర వస్తువులు

మిగతా 6వ పేజీలో...

పెరిగిన ధరలతో పండుగ కష్టమే...



సరుకుల ధరలు పెరగడంతో సంక్రాంతి పండుగ జరుపుకోవడం కష్టమే. పిండివంటలకు సంబంధించి సరుకులు రెండింతలు పెరిగాయి. ఈ ధరలను చూస్తే రూ.5000 అయినా సరిపడా సరుకులతో పండుగ జరుపుకోవడం ఇబ్బందే.. రేషన్ షాపుల నుంచైనా అన్ని వస్తువులు సరఫరా చేయాలి. లేకపోతే ప్రభుత్వం పండుగకు సరుకుల ధరలను తగ్గించాలి.

- మనిషా, గృహిణి, పరిగి



నివాళులర్పిస్తున్న ఏసీపీ చక్రపాణి

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): యువత స్వామి వివేకానందున్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకుసాగాలని మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుషాపూర్‌లో జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, సీఐ పరశురాం, సింగిల్ విండో డైరెక్టర్ జిల్లాల పోచిరెడ్డి, ఏనుగు మశ్చేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, భానుయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, సందీప్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అడిగినందుకే దాడులు

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



పోలీసుల అదుపులో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అడిగినందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై దాడులకు దిగుతుందని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం మధ్యాహ్నం తన అనుచరులతో కలిసి భువనగిరికి వెళ్తుండగా ఘట్‌కేసర్ సీఐ పరశురాం పోలీసు సిబ్బందితో వెళ్లి యంనంపేట్‌చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుస్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్సీ కర్రె ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు అమరేందర్, కరుణాకర్‌రెడ్డి, రామిరెడ్డి, రాజయ్య, భద్రు నాయక్, చింతల కృష్ణ, శివశంకర్‌ను సాయంత్రం సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి పర్యవేక్షించారు.

గణతంత్ర వేడుకలకు గోకఫస్లావాద్ మహిళ



వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26న న్యూఢిల్లీలో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు దౌల్తాబాద్ మండలం, గోకఫస్లావాద్ గ్రామానికి చెందిన బండ యశోదకు ఆహ్వానం అందింది. తెలంగాణ రాష్ట్రం నుంచి గ్రామీణాభివృద్ధి శాఖ తరపున 12 మందికి గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యేందుకు అవకాశం దక్కగా, వారిలో జిల్లాకు చెందిన యశోద ఒకరు కావడం విశేషం. యశోద శ్రీలక్ష్మి మహిళా స్వయం సహాయక సంఘంలో రుణం తీసుకొని కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తోంది. ప్రస్తుతం ఆ సంఘానికి ఆమె అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. క్యాటరింగ్ నిర్వహిస్తూ తనతోపాటు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీ కర్తవ్యపథ్‌లో జరిగే గణతంత్ర వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తనకు ఈ ఆహ్వానం అందడంపై సంతోషం వ్యక్తం చేశారు.



సంక్రాంతి శుభాకాంక్షలతో
నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శం

ఘట్‌కేసర్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను నేటి తరానికి ఆదర్శమని బషీరాబాద్ ఎంపీడీవో మనుపాటి విజయ్ కుమార్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా స్థానిక బైపాస్ చౌరస్తాలో గల పాపన్న గౌడ్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

పరిగి,జనవరి 12 (ఆంధ్రజ్యోతి): క్రీడాపోటీలతో స్నేహభావం పెంపొందుతుందని పీసీసీ సభ్యుడు రీతికొరెడ్డి అన్నారు. పరిగి మండలం నస్కల్‌లో ఆదివారం క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలిపారు.

జేపీ దర్గా అభివృద్ధికి కృషి


దర్గాలో ఎమ్మెల్యే శంకర్

కొత్తూర్, జనవరి 12(ఆంధ్ర జ్యోతి): మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని, ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈనెల 16నుంచి మూడు రోజులపాటు రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం దర్గాను ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలించి పోలీసులు, వక్ఫ్‌బోర్డు అధికారులతో మాట్లాడారు. ఉర్సు నిర్వహణకు వక్ఫ్‌బోర్డు నుంచి రూ.15లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. మరో రూ.5లక్షల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, దర్గా సూపరింటెండెంట్ సత్తార్, ట్రాన్స్‌కో ఏఈ రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచనా కృష్ణారెడ్డి తదితరులున్నారు. కాగా, ఉసిరంటే తనకు ఎంతో ఇష్టమని, అవి కన్పిస్తే చాలు వెంటనే కొనుక్కుంటానని ఎమ్మెల్యే అన్నారు. దర్గాను దర్శించుకున్న పరిసరాల్లో ఉన్న జామకాయల దుకాణం వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే.. అక్కడ ఉసిరికాయలు కొనుగోలు చేశాడు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

షాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన మామిడి వెంకటరెడ్డికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును ఆయన అందజేశారు.

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి

దౌల్తాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మ పరిరక్షణకు యువత కృషి చేయాలని నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం అంబాతాయ క్షేత్రం ఆదిత్య పరాశ్రీస్వామి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆదివారం నూతన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను యువకులు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు. హిందు ధర్మం చాలా గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేశ్, బాబుసింగ్, ప్రభాకర్, వెంకట్రావ్, బోడివెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీరిన నీటి సమస్యకు పరిష్కారం


బోరు పనులు ప్రారంభిస్తున్న నారాయణ

పూడూరు, జనవరి 12, (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేవనొనిగూడ గ్రామానికి చెందిన ఉదాన్‌రావు నారాయణ సొంత డబ్బులతో బోరు వేయించారు. ఆదివారం అట్టి పనులకు నారాయణ పూజలు చేసి ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు అరకొరగా వస్తున్నాయని తెలిపారు. నారాయణ సాయంతో బోరు వేయడంతో నీటి సమస్య తీరినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ, పత్తి శంకరయ్య, యు.భాస్కర్, వెంకటయ్య, విశ్వనాథం, యు.శ్రీనివాస్, అంజయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పేదలకు వైద్య వరంగా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని రంగంపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వీరారెడ్డి అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో ఆదివారం బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచందర్, నాయకులు శశిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, రాములు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో గ్రామాల అభివృద్ధి


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సురేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి

యాలాల, జనవరి 12, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చొరవతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, యాలాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్న సాగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కర్రె శ్రీనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తౌర్యానాయక్‌తండాలో సీసీ రోడ్డు ప్రారంభం

బషీరాబాద్: తౌర్యానాయక్‌తండాలో సీసీ రోడ్డు పనులను నావాంద్గీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.3లక్షలు మంజూరు కావడంతో పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సభ్యులు అనూప్‌ప్రసాద్, తండా యువకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు పూర్తి

తాండూరు రూరల్: మండలంలోని గోనూరులో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రూ.8లక్షలు మంజూరయ్యాయి. అట్టి నిధులతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి సీసీరోడ్డు పనులు చేపట్టారు. గ్రామంలోని ఈశ్వరుని దేవాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు, అదేవిధంగా మజీద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పనులు పూర్తి చేశారు. ఈశ్వర దేవాలయం నుంచి పోచమ్మ దేవాలయం వరకు 800మీటర్ల దూరం వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మురుగునీటి కాల్వను సైతం సీసీబెడ్డు వేసి నిర్మాణం పూర్తి చేశారు. సమస్య తొలగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

స్పెషల్ బాదుడు

ప్రయాణికులను దోచుకుంటున్న ఆర్టీసీ


శంషాబాద్‌లో బస్సు ఎక్కడానికి కిక్కిరిసిన ప్రయాణికులు

యాచారం/శంషాబాద్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ వేళప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తున్నారు. స్పెషల్ బస్ పేరుతో ఆర్టీసీ అడ్డగోలుగా రేట్లు పెంచి అందినకాడికి దండుకుంటున్నారు. సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు ఆర్డనరీ బస్సు సాధారణ చార్జీ రూ.50 ఉందని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకటనర్సప్ప తెలిపారు. దేవరకొండ డిపోకు చెందిన అధికారులు స్పెషల్ బస్ పేరుతో రూ.100 వసూలు చేస్తున్నారు. అంతేగాకా ప్రతి స్టాప్‌లో ఆపుతూ బస్సు కిక్కిరిసేలా ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. ఎందుకు ఇంత రేటు పెంచారని ప్రయాణికులు ప్రశ్నిస్తే దిగండి.. లేదా మేం చెప్పినంతా టికెట్ తీసుకోవాలని కండక్టర్ వసూలు చేశారని ప్రయాణికులు వాపోతున్నారు. క్రూయిజర్లు సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు రూ.70 తీసుకుంటే ఆర్టీసీ మాత్రం రూ.100 చేసింది. ఈ విషయమై దేవరకొండ డీఎం రమేశ్‌బాబు ఆంధ్రజ్యోతి వివరణ కోరగా సంతోష్‌నగర్ నుంచి యాచారం వరకు రూ.100 తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఆంధ్రావైపు వాహనాల బారులు


ఇబ్రహీంపట్నంలో సాగర్ రహదారిపై బారులు తీరిన వాహనాలు

ఇబ్రహీంపట్నం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు ఆంధ్రా జనం హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు పయనమయ్యారు. ఆది వారం నాగార్జునసాగర్ రహదారిపై వాహనాలు బారులుతీరాయి. ఇబ్రహీంపట్నం పరిసరాల్లో భవన నిర్మాణ కార్మికులుగా ఎక్కువ సంఖ్యలో ఆంధ్ర వాళ్లే ఉన్నారు. వీరంతా సొంతూళ్లకు వెళ్లడంతో పనులు దాదాపు నిలిచిపోయాయి. కోడి పందాలకోసం ఈ ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో తరలివెళ్తున్నారు. ఇప్పటికే అక్కడ హోటళ్లు, రిసార్టులను బుక్ చేసుకున్నారు. ఆదిభట్ల, తుర్కయాంజాల్, పెద్దఅంబర్‌పేట్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీల నుండి పలువురు రాజకీయ నాయకులు, రియల్టర్లు నాలుగైదు రోజులు బస చేసేందుకు మూటముళ్లే సర్దుకుని ఇప్పటికే అక్కడకు చేరుకున్నారు.



సంక్రాంతి సందడి మొదలైంది. నేటి నుంచి ప్రారంభమయ్యే బోగి, సంక్రాంతి, కనుమ జరుపుకునేందుకు ప్రతి పల్లె సిద్ధమైంది. ఊరూ వాడా పండుగ శోభతో కళకళలాడుతున్నాయి. పట్టణాల నుంచి పల్లెలకు చేరుకుంటున్న వారితో బస్సులు, బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో పతంగులు ఎగురవేస్తూ పిల్లలు సందడి చేస్తున్నారు. ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు, వాకిట్లో రంగవళ్లులు పరుచుకుంటున్నాయి. కొనుగోలుదారులతో మార్కెట్లు, కిరాణా దుకాణాలు కిక్కిరిసిపోతున్నాయి.

- ఆమనగల్లు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి)

సంక్రాంతి సందడి

సొంత గ్రామాలకు పయణమైన ప్రజలు

పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి

సంక్రాంతి వేళ చిన్నారులు గాలిపటాలు ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి. తెగిన గాలిపటాల కోసం వెనుకా ముందు చూసుకోకుండా పరుగెత్తం గాని, భవనాలపై నుంచి దూకే ప్రయత్నాలు చేయవద్దు. పిల్లలు గాలిపటాలు ఎగరవేసేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే పండుగ వేళ ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుంది. జాగ్రత్తలు తీసుకుంటూ పండుగను జరుపు కోవాలి.

- బాలకృష్ణారెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్

నిబంధలు పాటించాలి

పిల్లలు గాలిపటాలు ఎగురవేసే క్రమంలో పోలీసు నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను ఉపయోగించవద్దు. పండుగవేళ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ వహించాలి. ఎత్తుగా ఉన్న భవనాలపై నుంచి గాలిపటాలను ఎగరవేయవద్దు. చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా కఠినంగా చర్యలు తీసుకుంటాం.

- పవన్‌కుమార్ రెడ్డి, సీఐ, మొయినాబాద్ పోలీస్‌స్టేషన్

- ఎత్తయిన భవనాలు, రోడ్లపై ఎగురవేయవద్దు
- పిల్లలపై పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి
- అజాగ్రత్తగా ఉంటే ప్రాణాలు పోయే ప్రమాదం



పతంగితో జర పైలం

మొయినాబాద్ రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సెలవులు రావడంతో గాలి పటాల సందడి మొదలైంది. రంగురంగుల పతంగులు కనువిందు చేస్తున్నాయి. పిలల్లంతా ఒకచోట చేరి ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. అప్రమత్తంగా లేకపోతే ఈ సంతోషంలో విషాదం చోటుచేసుకునే ప్రమాదం ఉంది. గాలి పటాలు ఎగురువేస్తూ భవనాల పై నుంచి కిందపడి కొందరు, చికుకున్న పతంగులు తీయబోయి కరెంట్ షాక్‌తో పిల్లలు మృతిచెందిన ఘటనలు గతంలో ఎన్నో చూశాం. ఇలాంటి విషాధ గటనలు జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం ఉంది.


విక్రయానికి సిద్ధంగా ఉన్న గాలి పటాలు, దారాలు

భవనాలపై వద్దు..

- పిల్లలు ఎక్కువగా ఇళ్లపైనే పతంగులు ఎగురువేస్తుంటారు. ఇది ప్రమాదాలకు దారి తీస్తుంది. పతంగులు ఎగురవేసే క్రమంలో భవనం పైనుంచి కిందపడే ప్రమాదం ఉంది.
- రహదారులపై ఎగురవేస్తూ వాహనాల కిందపడే ప్రమాదముంది. ఖాళీగా ఉన్నా సరే.. రోడ్లపై ఎగురవేయవద్దు.
- విమానాశ్రయాల చెంత నిషేదం ఉంది. వీటికి సమీపంలో ఎగురవేయవద్దు.
- విద్యుత్ లైన్లకు దూరంగా పతంగులను ఎగురవేయాలి.
- పతంగులను ఎగురవేసేందుకు మెటాలిక్ దారాలను ఉపయోగించవద్దు. మెటాలిక్ దారాలతో విద్యుత్ తీగలు తెగిపడ్డట్టు తెలిస్తే 1912కు సమాచారం ఇవ్వాలి.

ఇలాగైతే సురక్షితం

- నైలాన్, సింథటిక్ దారాలు, చైనా మాంజాలు వాడొద్దు. కాటన్ మాంజాలు మేలు.
- పిల్లలు చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

గాలిపటమా పద పదా..



షాద్‌నగర్ అర్బన్, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగతో పతంగుల జోరు.. పిల్లల హుషారుతో ఊళ్లన్నీ సందడి చేస్తున్నాయి. ఒక్క షాద్‌నగర్‌లోనే నాలుగు హోల్‌సెల్, 50 వరకు రిటైల్ దుకాణాలు వెలిశాయి. కాన్పూర్, అహ్మదాబాద్‌ల నుంచి ప్లాస్టిక్ గాలిపటాలు, హైదరాబాద్ దూల్‌పేట నుంచి కాగితపు పతంగులు, ఢిల్లీ నుంచి బట్ట గాలి పటాలను తెప్పించి విక్రయిస్తున్నారు. చైనా మాంజాను ప్రభుత్వం నిషేధించడంతో వాటి స్థానంలో 6, 9 పొరల కాటన్ దారాన్ని విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ పతంగులను రూ.2 నుంచి రూ.20కి, కాగితపు గాలి పటాలను రూ.20 నుంచి రూ.30 వరకు, బట్ట పతంగులను రూ.40 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు. ప్లాస్టిక్ చరాక్‌లు రూ.8 నుంచి రూ.50, కట్టె చరాక్‌లు రూ.50 నుంచి రూ.200కు అమ్ముతున్నారు. 100 నుంచి 900 మీటర్ల దారాన్ని రూ.2 నుంచి రూ.40 వరకు విక్రయిస్తున్నారు.

వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదు

పతంగులకు ఏటేటా ఆదరణ తగ్గుతున్నది. విద్యార్థులపై ఇంటర్నెట్, సెల్‌ఫోన్ల ప్రభావం ఎక్కువగా ఉంది. గతంలో సంక్రాంతికి విద్యా సంస్థలకు 12 రోజులు సెలవులు ఇచ్చేవారు. ప్రస్తుతం నాలుగు రోజులు ఇస్తున్నారు. వెంటనే పరీక్షలు ఉండడంతో ఈ ఏడాది కూడా గాలి పటాల వ్యాపారం ఆశించన స్థాయిలో ఉండడం లేదు.

- పలబట్ల యాదగిరి, వ్యాపారి, షాద్‌నగర్

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి


సమావేశంలో తల్లోజు ఆచారి, తదితరులు

ఆమనగల్లు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఎన్‌బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. బీజేపీలో సామాన్య కార్యకర్తలకు సైతం తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. బీజేపీ ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కర్నాటి విక్రమ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిలర్ మెంబర్ చెక్కాల లక్ష్మణ్‌లకు ఆదివారం ఆమనగల్లు పట్టణంలోని బీజేపీ కార్యాలయం వద్ద నిర్వహించిన అభినందన కార్యక్రమానికి ఆచారి ముఖ్య అతిథిగా హాజరై వారిని సత్కరించి అభినందించారు. బీజేపీ కౌన్సిలర్ మెంబర్ దుర్గప్రసాద్, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నాగర్‌కర్నూల్ బీజేవైఎం కో-కన్వీనర్ రవిరాథోడ్, నాయకులు శేఖర్, జంగం వెంకటేశ్, రాజు, తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు న్యాయం


లింగంపల్లిలో ఎమ్మార్పీఎస్ ప్రచార జాత

మంచాల, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని మాదిక జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు కంబాలపల్లి భాస్కర్ అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో తలపెట్టిన సభకు సంబంధించి మంచాల మండల పరిధి లింగంపల్లిలో ఆదివారం ప్రచారజాత నిర్వహించారు. అనంతరం ఇక్కడి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సాగే అంతిమ సమరంలో లక్షడప్పులతో శ్రేణులు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పల్లాటి సుధాకర్, స్టాలిన్, దంచుక భిక్షపతి, యాదయ్య, రాజు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి


సబితారెడ్డితో ప్రజాప్రతినిధులు

కందుకూరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమైందని, సంవత్సర కాలంలో కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని అగర్మియాగూడ మాజీ సర్పంచ్ ఇభూపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రేవంత్‌రెడ్డితో కలిసి గ్రామాభివృద్ధికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయాలని ఆదివారం ఎమ్మెల్యేను ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన నిధులు తప్ప.. కొత్తగా నిధులు మంజూరు కాలేదన్నారు. నాయకులు జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పెద్దిరాజు, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం సరే.. ప్లాట్లు ఎక్కడ?

- ఫార్మాసిటీ భూ బాధిత రైతులు
- ప్లాట్ల కేటాయింపు లిస్టులో పేరు లేకపోవడంపై ఆందోళన


మేడిపల్లిలో లిస్టులో పేర్లు చెక్ చేసుకుంటున్న రైతులు

యాచారం, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీ కొరకు భూములను తీసుకున్న ప్రభుత్వం పరిహారం అందించినా ప్లాట్లు(నివేశనా స్థలం) ఇవ్వరా.. మేము ఏం పాపం చేశామని మండలంలోని మేడిపల్లి, నానక్‌నగర్, తాటిపర్తి, కుర్మిద్ద గ్రామాలకు చెందిన బాధిత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ భూములు తీసుకున్నా.. ఇంటి స్థలం ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలం కేటాయించినట్లు రైతుల పేర్లతో కూడిన లిస్టును గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించారు. అయితే, కొందరి రైతుల పేర్లు లేకపోవడంతో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారు. అధికారులు తమ పేర్లను లిస్టులో ఎందుకు పెట్టలేదో అని వాపోతున్నారు. నాలుగు గ్రామాల్లో 30 మంది రైతుల పేర్లు లిస్టులో రాలేదని బాధితులు తెలిపారు. కుర్మిద్దలో 1,240 మంది, నానక్‌నగర్‌లో 359 మంది, మేడిపల్లిలో 1,601, తాటిపర్తిలో 545 మంది రైతుల పేర్లు మాత్రమే లిస్ట్‌లో ఉన్నాయి. భూమి తీసుకున్న అధికారులు పరిహారం అందించారని, ఇంటి స్థలం ఎందుకివ్వడం లేదో తేచడం లేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులందరికీ ప్లాట్లు ఇవ్వాలి



ఫార్మాసిటీకి భూమి ఇచ్చిన ప్రతీ రైతులకు ప్లాటు ఇవ్వాలి. ఇంటిస్థలం రాని రైతుల పేర్ల వివరాలను రెవెన్యూ అధికారులు తెప్పించుకొని న్యాయం చేయాలి. ఇంటి స్థలం కేటాయించే విషయంలో అధికారులు మరోమారు గ్రామాల్లో దండోరా వేయించాలి. రైతులకు పరిహారం అందించిన లిస్టను పరిశీలించి ఆదుకోవాలి.

- ఆలంపల్లి నర్సింహ, సీపీఎం మండల కార్యదర్శి

సామాజిక సేవలో ముందుండాలి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వంశీచంద్‌రెడ్డి, కసిరెడ్డి

ఆమనగల్లు, జనవరి 11(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవ, ప్రజా చైతన్య కార్యక్రమాల్లో రెడ్డి సేవా సమితి సభ్యులు ముందుంటూ చురుకైన పాత్ర పోషించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో ఆదివారం పాలమూరు రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా సమితి నాయకులతో కలిసి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం కల్వకుర్తి రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు పసుల శేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కసిరెడ్డి, వంశీచంద్‌లు మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి సభ్యులు, రెడ్డి సేవా సమితి సభ్యులు, నాయకులు యెన్నం భూపతిరెడ్డి, కాయితి చిన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, నర్సింహరెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, నర్సింహ్మ రెడ్డి, రఘుపతిరెడ్డి, పర్వత్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి రాంచంద్రారెడ్డి, అనంత రెడ్డి, గోలి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణంపై బీజేపీ నజర్

- 24 మండలాలు, డివిజన్లు, కార్పొరేషన్లకు అధ్యక్షుల ప్రకటన
- జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మరో 24 మంది నియామకం

రంగారెడ్డి అర్బన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించిన బీజేపీ జిల్లాలోని 24 మండలాలకు అధ్యక్షులను ప్రకటించింది. మండల అధ్యక్షులతో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులను రాష్ట్ర సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీనారాయణ, జోనల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎడ్ల అశోక్‌రెడ్డి ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలన్న సంకల్పంతో పనిచేయాలని వారు సూచించారు. త్వరలోనే మిగతా మండల కమిటీలను నియమించనున్నారు.

మండల, డివిజన్, కార్పొరేషన్ అధ్యక్షులు వీరే..

చేవెళ్ల మండల బీజేపీ అధ్యక్షుడిగా అత్తెల్లి అనంత రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడిగా సంగీతం చంద్రకాంత్, మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా మాదాపూర్ శ్రీకాంత్, షాబాద్ మండల అధ్యక్షుడిగా మద్దూరి మాణయ్య, శంకర్‌పల్లి రూరల్ అధ్యక్షుడిగా కుంటి లీలావతి, శంకర్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా చందిప్ప దయాకర్‌రెడ్డిని ప్రకటించారు. మీర్‌పేట్‌పేట్ కార్పొరేషన్-1 అధ్యక్షుడిగా పి. భిక్షపతిచారి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-2 అధ్యక్షుడిగా ముకేష్ ముదిరాజ్ తులసి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 అధ్యక్షుడిగా ఆర్.రామకృష్ణారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ -2 అధ్యక్షుడిగా రామిది వెంకట్‌రెడ్డి, మహేశ్వరం మండల అధ్యక్షుడిగా టి. యాదీష్, కందుకూరు మండల అధ్యక్షుడిగా నిమ్మ అంజిరెడ్డి నియమించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా బారిగళ్ల హేమలత, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడిగా మిట్టపల్లి నర్సింహారెడ్డి, ఆర్‌కే పురం అధ్యక్షుడిగా ముంత రాములు యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడిగా మొండే నాగేష్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా సొలిగే వెంకటేష్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా బాల్‌రెడ్డిగారి రవికాంత్‌రెడ్డి, మంచాల మండల అధ్యక్షుడిగా సుకారం విజయ్‌కుమార్, తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షుఇగా ఎలిమినేటి నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షుడిగా మత్యాల మహేందర్, ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా గుజ్జల నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం రూరల్ అధ్యక్షుడిగా గోదాల శేఖర్‌రెడ్డి, షాద్‌నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డిని నియమించారు.

జిల్లా కౌన్సిల్ సభ్యులు వీరే..


జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దేవుని శర్వలింగం, సామరాల రామకృష్ణారెడ్డి, తూర్పు మాధవరెడ్డి, పెసరి సతీష్‌రెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవకన్న, ముత్తంగి కరుణానిధి, కె. సోమేశ్వర్, జోరాల ప్రభాకర్, జి. శివారెడ్డి, ఎస్. మాధవ చారి, సదామల్లారెడ్డి, రాచలక్ష్మణ్, చినమ్ సతీష్, గోవింద గిరి శివరాజ్, సబదా విజయకుమార్, చిలుకూరి బీరప్ప, పాండు, శానమ్ అర్జున్‌గౌడ్, అడివు రాఘవేందర స్వామి, రామగళ్ల నర్సింహ్మగౌడ్, ఉడుతల నర్సింహారెడ్డి, నర్సింహ్మ గౌడ్‌ను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ప్రకటించారు.

గురుకుల విద్యా సంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్

ధారూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్షల పోస్టర్‌ను ఆదివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేటగిరిల్లో 6 నుంచి 9వ తరగతికి గల సీట్ల కోసం నిర్వహించే గురుకు ప్రవేశ పరీక్షలను అర్హత గల విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని స్పీకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ ఉషాకిరణ్, బంట్వారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


గురుకుల ప్రవేశ పరీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురుకుల ప్రవేశ పరీక్షలకు సంబంధించి వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ సంస్థలకు దీటుగా ఉంటున్నాయని తెలిపారు. విద్యార్థులకు మెన్యూతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రవేశ పరీక్షలో రాసి అడ్మిషన్‌లు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిగి, నంచర్ల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు థామస్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, పేరెంట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్, శ్రీకాంత్‌రెడ్డి, షాహిద్, నవాజ్‌లు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి



ధారూరు: నాగసమందర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న హన్మంత్‌రెడ్డి



తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ విఠల్‌రెడ్డి

ధారూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానందుని 162వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మండల పరిధిలోని నాగసమందర్‌లో రక్తదాన శిబిరం, కబడ్డీ, మహిళలకు రంగోళి పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి సీఐ రఘురాంతో కలిసి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.హన్మంత్ రెడ్డి బహుమతులను అందజేశారు. రక్తదాన శిబిరంలో 22 మంది యువకులు రక్తదానం చేశారు. కబడ్డీ పోటీల్లో రాంపూర్ తండా జట్టు ప్రథమ స్థానంలో రూ.5వేలు నగదు, ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన విజేతకు రూ.2 వేలు నగదు, ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్త రాఘవేందర్ రెడ్డి, ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్, మణికంఠ పాల్గొన్నారు.

వికారాబాద్: కారాబాద్‌లో జిల్లా యువజన సర్వీసుల శాఖ, వివేకా నంద సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేశ్ పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా క్రీడాధికారి హన్మంత్‌రావు, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, బీసీ కమీషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు, యజ్ఞ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ డాక్టర్ ఉజ్వల్ రాజ్, విద్యార్థులు వివేకానందుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్గుల్ చిట్టెంపల్లి కౌన్సిలర్ గోపాల్ వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి గ్రామంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. వాలీబాల్ పోటీలలో విజేత జట్లకు ఆయన బహుమతులను అందజేశారు. కౌన్సిలర్ అనంత్ రెడ్డి పాల్గొన్నారు.

తాండూరు: స్వామివివేకానంద జయంతి సందర్భంగా తాండూరు హిందూ ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో రన్‌ఫర్‌యూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణవేణి కాన్సెప్ట్‌స్కూల్ విద్యార్థులు 162 మంది వివేకానందుడి వేషధారణతో తాండూరు అంబేడ్కర్‌చౌక్ నుంచి శాంత్‌మహల్ చౌరస్తాలోని వివేకానందుడి విగ్రహం వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ స్వప్న, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీకమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్ పాల్గొన్నారు.

తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ హేమంత్‌కుమార్, యువకులు న్నారు. అదేవిధంగా పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని 162వ జయంతిని ఘనంగా నిర్వహించారు. 162మంది విద్యార్థులను చిన్నారి స్వామివివేకానందుల వేశారు. పాఠశాల నుంచి వివేకానందుడి విగ్రహం వరకు ర్యాలీ తీశారు. చెంగోల్‌లో నాయకులు పలువురు గ్రామంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు రాములు యాదవ్, నారాయణరెడ్డి, అంజన్‌రెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బషీరాబాద్: వివేకానంద జయంతి సందర్భంగా నవాల్గలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు కలాల్ నర్సింహులుగౌడ్, తదితరులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

పెద్దేముల్: పెద్దేముల్‌లో స్వామివివేకానందుడి జయంతిని పురస్కరించుకుని వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధానచౌరస్తాలో గల స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

యాలాల: మండల కేంద్రంలో గల వివేకానందున విగ్రహానికి ఎస్ఐ గిరిపూలమాలలు వేసి నివాళులర్పించారు. బెన్నూరు, లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో గల వివేకానందున విగ్రహానికి ఆయా గ్రామస్తులు నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు యూసుఫ్ ఆధ్వర్యంలో వివకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దోమ: మండల కేంద్రంలో, అయినాపూర్‌లో స్వామివివేకానంద జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహేశ్, సాయి, హరీశ్, అభినయ్, మంజునాథ్, మేకల గోవర్ధన్ ముదిరాజ్ పాల్గొన్నారు.

పరిగి: స్వామి వివేకానంద స్వామి జయంతి ఉత్సవాలను ఆదివారం పరిగిలో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా జరుపుకున్నారు. పరిగిలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్ మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్, బాలనగర్ ఎంఈవో హరిశ్చందర్ పాల్గొన్నారు.

కులకచర్ల: మండల కేంద్రంలోని చౌరస్తాలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, యువజన సంఘాల నాయకులు స్వామివివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చౌడాపూర్: చౌడాపూర్ మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. స్వామివివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్పాటి అశోక్‌కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు బ్యాగరి శ్రీనివాసులు,శివకుమార్, బందెయ్య పాల్గొన్నారు.

కొడంగల్: స్వామివివేకానంద 162 జయంతి సందర్భంగా ఏబీవీపీ కొడంగల్ శాఖ ఆధ్వర్యంలో కొడంగల్ పట్టణంలోని ఎస్బీఐ బ్యాంకు సమీపంలో వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొడంగల్ రూరల్: చిట్లపల్లిలో వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని బీజేపీ నాయకుడు కరాటే శ్రీనివాస్ వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బొంరాస్‌పేట్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వామివివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. రామకృష్ణ సేవా సమితి మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రవీందర్‌యాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, సేవా సమితి అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్, కన్వీనర్ గౌరారం గోపాల్ వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ బ్రదర్స్, నర్సిరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని బాలంపేట్ గ్రామంలో బీజేపీ నాయకులు ఆదివారం స్వామివివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్, సతీశ్‌ముదిరాజ్, నర్సింహులు పాల్గొన్నారు.

పూడూరు: వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో వివేకానందుడి చిత్రపటానికి సెంట్రల్ ఫిలీం సెన్సార్ బోర్డు సభ్యుడు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లేష్ పటేల్, మండల అధ్యక్షుడు తుంపల్లి రాఘవేంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, వెంకటన్న, జంగయ్య, కృష్ణాచారి పాల్గొన్నారు.

కోట్‌పల్లి: వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం కోట్‌పల్లి మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంచున్నారు.

మోమిన్‌పేట్: మండల కేంద్రంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వామివివేకానంద విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులు శివారెడ్డి, గొల్ల రమేశ్, దండు రమేశ్ పాల్గొన్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో..

మేడ్చల్ టౌన్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద చౌరస్తా వద్ద గల విగ్రహానికి స్థానిక నాయకులు రాజకీయాలకు అతీతంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని విగ్రహానికి స్థానిక కౌన్సిలర దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కండ్లకోయలో మాజీ సర్పంచ్ కందాడి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ హంసరాణి కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: మున్సిపాలిటీ పరిధిలోని చందుపట్లగూడ చౌరస్తా వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని పూల మాలలువేసి నివాళులర్పించారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల వివేకానందుడి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క సంగీతాప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, జంగారెడ్డి, వెంకటేష్, మల్లేష్, సుదాకర్‌రెడ్డి, నానావత్ బిక్కునాయక్ పాల్గొన్నారు.



మేడ్చల్ టౌన్: మైసమ్మగూడలో వివేకానందకు నివాళులర్పిస్తున్న నాయకులు



ఘట్‌కేసర్: వివేకానంద విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ పావని

మూడుచింతలపల్లి: మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ జామురవి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణరెడ్డి, నాయకులు వేణుగోపాల్, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

పెద్దేముల్‌లో మూడుచోట్ల చోరీ

పెద్దేముల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఒకే రోజు మూడుచోట్ల చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని వైన్‌షాప్‌లోని గల్లలో ఉన్న చిల్లర రూ.500 నగదుతో పాటు రెండు క్వార్టర్‌బాటిళ్లు, ఒక బీరును దొంగిలించారు. పక్కనే ఉన్న పర్మిట్‌రూంలో రూ.2వేలు నగదు, మరో చోట సోయబ్ అనే వ్యక్తి తన ఇంటిముందు పార్కింగ్‌చేసిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

పాముకాటుతో వృద్ధురాలు మృతి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పాముకాటుతో ఓ వృద్ధురాలు మృతిచెందింది. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ లింగాలకుంటకు చెందిన పెద్ద పాక సాయమ్మ(72) స్థానికంగా ఓపెట్రోల్ బంక్‌లో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈనెల 11వ తేదీన సాయంత్రం పనిచేస్తుండగా పాముకాటుకు గురైంది. దీంతో ఆమెను పెట్రోల్ బంకు సిబ్బంది ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సాయమ్మ చికిత్సపొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియాన్ని ఘట్‌కేసర్ పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసునమోదు చేశారు. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి-భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జోగ్యా తండాకు చెందిన గూగులోతు నందియా(58), గూగులోతు కిషన్(54)లు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుషాపూర్‌లో 3.5క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలుచేసి అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు అడ్డుకొని బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బీజేపీ నూతన నియామకాలు

మేడ్చల్ టౌన్, జనవరి 12(ఆంధ్రజ్యోతి): బీజేపీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలిగా మాజీ జడ్పీటీసీ శైలజ హరినాథ్‌ను నియమించారు. ఈమేరకు బీజేపీ ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు.

పూడూరు: బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పి.శ్రీశైలం వంశరాజ్ నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన శ్రీశైలం వంశరాజ్ కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా ఆదివారం సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్, మండల అధ్యక్షుడు రాఘవేందర్ తదితరులు సన్మానించారు.

ధారూరు: బీజేపీ మండలాధ్యక్షుడిగా దోర్నాల్ తండాకు చెందిన డి.రాజునాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఎంపీ కె.విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.మాధవరెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి శేఖర్, జిల్లా దిశాకమిటీ సభ్యుడు వడ్ల నందు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పరిగి: బీజేపీ పరిగి మండల అధ్యక్షుడిగా సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన డి.ఆంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపి సంస్థాగత ఎన్నికల అధికారి పేరాల శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బంట్వారం: మండల కేంద్రానికి చెందిన మహేష్ ఆదివారం రెండోసారి బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

బసవేశ్వరుడిని ఆదర్శంగా తీసుకోవాలి



వీరశైవ సమాజం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శుభప్రద్ పటేల్

వికారాబాద్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బసవేశ్వరుడి ఆలోచన విధానాలను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ అన్నారు. ఎన్నెపల్లిలో ఆదివారం వీరశైవ సమాజం, బసవేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆయన సొసైటీ ప్రెసిడెంట్ బస్వారాజ్, సమాజం ప్రెసిడెంట్ విజయ్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాజం పెద్దలు ఆత్మలింగం, సంపూర్ణ ఆనంద్, వీరేశం, వీరన్న, బిచ్చప్ప, విద్యాసాగర్, వీరకాంతం, శివకుమార్, భద్రప్ప, రవిశంకర్, సంతోష్, విజయ్ పాల్గొన్నారు.

ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి

మేడ్చల్ టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి సొంత ఊర్లకు వెళ్లే వారు దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మేడ్చల్ సీఐ సత్యనారాయణ కోరారు. సంక్రాంతి సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. కాలనీల్లో ఎవరైన అనుమానితులు తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కొడంగల్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కొడంగల్ ఎస్ఐ జీవీ.సత్యనారాయణ సూచించారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఊరికి వెళ్లే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కులకచర్ల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘనపూర్‌లో శివరామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వికారాబాద్ జేసీఐ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ రూ.51వేలు విరాళాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, వేణుగోపాల్‌గౌడ్, పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపూర్ రాఘవేందర్‌గౌడ్, స్థానికులు రాఘవేంద్రచారి, వెంకటయ్య, శేఖర్‌గౌడ్, రాములు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

శాంత స్వభావి సత్యనారాయణ



సత్యనారాయణను సన్మానిస్తున్న నాయకులు

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): డివిజనల్ అకౌంట్ ఆఫీసర్‌గా సీహెచ్ సత్యనారాయణ తన ఉద్యోగ జీవితంలో శాంత స్వభావిగా సేవలు అందించాలరని పలువురు కొనియాడారు. సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా పరిగిలో ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 39 ఏళ్లపాటు వివిధ స్థాయిలో పనిచేసి పేదలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా మాజీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్ రావు, ప్రబంధకారిణి సభ్యులు జయదేవ్, డాక్టర్ బి.జగన్మోహన్, బ్రహ్మయ్య, కె.మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీరవనిత

జిజాబాయికి ఘన నివాళి

పరిగి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మాహారాజ్ మాతృమూర్తి, వీర వనిత జిజాబాయి 427వ జయంతి, స్వామి వివేకానందస్వామి జయంతి సందర్భంగా బీఎంపీ ఆధ్వర్యంలో ఆదివారం పరిగిలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవిందనాయక్, జిల్లా అధ్యక్షుడు హరినాయక్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్, నాయకులు రవీందర్, శ్రవణ్ కుమార్, బాలకృష్ణ, శ్రీను,రవీందర్ పాల్గొన్నారు.

పేదలకు పండగొచ్చింది

(3వ పేజీ తరువాయి)

ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల వారీగా సర్వే నిర్వహించనున్నారు. కొండలు, గుట్టలు ఉన్న భూములతోపాటు కొత్త కాలనీలు పరిశ్రమలకు కేటాయించిన భూములతో పాటు వివిధ ప్రయోజనాల కోసం ప్రభుత్వం సేకరించిన భూములను రైతు భరోసా నుంచి మినహాయించనున్నారు. జిల్లాలో ఎంత మంది అన్నదాతలకు రైతు భరోసా అందనుందనేది ఈనెల 25వ తేదీన స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా

భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏటా రెండు విడతలుగా రూ.12 వేల ఆర్థికసాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ఈనెల 26వ తేదీ నుంచి అమల్లోకి వచ్చే ఈ పథకానికి భూమి లేని పేద కుటుంబాన్ని యూనిట్‌గా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డులు ఉన్న కుటుంబాలనే పరిగణనలోకి తీసుకోనున్నారు. జిల్లాలో 1,86,044 జాబ్ కార్డులు ఉండగా, 3,78,520 మంది కూలీలుగా నమోదయ్యారు. 1,31,475 యాక్టివ్ జాబ్ కార్డులు ఉండగా, వాటిలో 2,45,283 మంది ఉపాధి పనుల్లో చురుకుగా పాల్గొనే కూలీలు ఉన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కుటుంబంలో ఒకరైనా కనీసం 20 రోజులపాటు ఉపాధి పనులకు హాజరైతేనే లబ్ధిదారులుగా గుర్తించనున్నారు. గ్రామ, వార్డు సభల్లో రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించి జాబితా రూపొందిస్తారు. గ్రామసభలో అభ్యంతరాలు వ్యక్తమైతే ఎంపీడీవో విచారణ నిర్వహించి మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ప్రాథమికంగా ఎంపికైన లబ్ధిదారులకు ఎక్కడైనా వ్యవసాయ భూములు ఉన్నాయా అనేది వ్యవసాయ, రెవెన్యూ అధికారులు విచారించనున్నారు. వ్యవసాయ భూమి లేదని నిర్ధారించుకున్న తర్వాతనే వారికి ఆత్మీయ భరోసా సాయం అందేలా చర్యలు తీసుకోనున్నారు. గతేడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆత్మీయ భరోసా కోసం జిల్లాలో 5,080 మంది దరఖాస్తు చేసుకున్నారు.

స్థలం ఉన్న పేదలకే తొలి ప్రాధాన్యం

సొంత ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని పేదలకే తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లాలో భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. 2,64,242 మంది దరఖాస్తు చేసుకోగా, అర్హులను గుర్తించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. యాప్‌లో నమోదైన దరఖాస్తుదారుల సమాచారం ఆధారంగా లబ్ధిదారులను ప్రాథమికంగా ఎంపిక చేయనున్నారు. గ్రామ, వార్డు సభల్లో లబ్ధిదారుల జాబితాపై చర్చించి అర్హులను గుర్తిస్తారు. తొలి విడతలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించనున్నారు. ఇందిరమ్మ ఇంటి కోసం ప్రభుత్వం రూ.5 లక్షల వంతున ఆర్థికసాయం అందజేయనుంది.

పండగ పూట.. ధరల మంట



(3వ పేజీ తరువాయి)

కొనుగోలు చేసే పరిస్థితిలో లేమని పలువురు పేర్కొంటున్నారు. నిన్న ఉన్న ధరలు నేడు లేవు... నేటి ధరలు రేపు ఉండటం లేదని వాపోతున్నారు. ముందెన్నడూ లేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పండగలకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూరగాయలు, సరుకుల ధరలు ఉట్టెక్కి చూస్తున్నాయి.

ఉడుకుతున్న పప్పులు..

పిండి వంటలకు ఉపయోగించే వస్తువుల ధరలు పెరిగిపోయాయి. కొనకుండానే పప్పుల ధరలు ఉడుకుతున్నాయి. శనగపప్పు కిలో 100, కంది పప్పు రూ. 165, మినపపప్పు రూ. 160, పెసరపప్పు రూ.130 పలుకుతున్నాయి. సకినాలు, గారెల్లో వాడే నువ్వులు రూ. 195 , పల్లీలు రూ. 130, అరిసెలకు ఉపయోగించే బెల్లం రూ.75 ధర పలుకుతుండటతో కొనుగోళ్లు తగ్గించుకున్నారు.

కాగుతున్న వంట నూనె

వంట నూనెల ధరలు భగ్గుమంటున్నాయి. ఎంతకూ తగ్గనంటున్నాయి. సంక్రాంతి పండగకు సామాన్యులకు దడ పుట్టిస్తున్నాయి. పిండి వంటల నూనెలు మండి పోతున్నాయి. ఇక రోజు వంటల్లో సరిపడా నూనె వాడేందుకు ఒకటికి, రెండు సార్లు ఆలోచించే పరిస్థితి వచ్చేసింది. సంక్రాంతి పండగ సందర్భంగా పిండి వంటలకు ఎక్కువగా నూనెనే ఉపయోగించాల్సి ఉంటుంది. పేదవాళ్ల నుంచి ధనికుల వరకు అందరూ వాడే నూనెలు బ్రాండెడ్ మినహా అంతా సమానమే. ప్రస్తుతం పండగల సందర్భంగా నూనె ధర సలసల మరుగుతోంది. పల్లి నూనెల కిలో రూ. 150 ఉండగా సన్‌ఫ్లవర్ నూనె 140, పామాయిల్ రూ. 95 నుంచి 120 వరకు పెరిగింది. లోకల్ కంపెనీల నూనెలు పది రూపాయల వరకు పెంచారు. నూనెలు అంటనే భయపడే పరిస్థితి వచ్చింది.

భారమైన బియ్యం.. తగ్గని వెల్లుల్లి ఘాటు

వెల్లుల్లీ ఘాటు తగ్గటం లేదు. గత ఎనమిది నెలల నుంచి వెల్లుల్లీ ధర తగ్గటం లేదు. తుఫాను ప్రభావంతో మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీలో కురిసిన వర్షాల ప్రభావంతో వెల్లుల్లీ, ఉల్లి ఘాటు తగ్గడం లేదు. వెల్లుల్లి కిలో రూ. 280 నుంచి 320 వరకు ధర పలుకుంది. ఉల్లి ధర తెల్లరకం కిలో రూ.40 , ఎర్రరకం రూ.35 చొప్పున విక్రయిస్తున్నారు. బియ్యం ధరలు సైతం భారీగా పెరిగాయి. ఇప్పటివరకు సోనామసూరి క్వింటాలుకు రూ.4500 నుంచి రూ.5000 ఉండగా, ప్రస్తుతం రూ.5,500ల నుంచి రూ.6,000ల వరకు పలుకుతున్నాయి. దొడ్డు బియ్యం క్వింటాలు రూ.3,000ల నుంచి రూ.3,500 వరకు ఉండగా, ప్రస్తుతం క్వింటాలుకు రూ.4,000ల నుంచి రూ.4,500ల వరకు పలుకుతున్నాయి.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 12, (ఆంధ్రజ్యోతి): సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు అని ప్రతాప్‌సింగారం మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారం నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. శివశంకర్ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, జున్ను స్వామి, ఈశ్వర్, దర్శన్, శ్రీనివాస్, శ్రీరాములు, కుమార్ పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవనంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు మొదటి బహుమతిగా 3500, రెండో బహుమతి 2500, మూడో బహుమతి 1500 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాలే లక్ష్మణ్, యాస్కి సునీల్, లక్ష్మి, విజయలక్ష్మి, సువర్ణ, శ్రీదేవి, మమత పాల్గొన్నారు.

కొడంగల్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన లభించింది. స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మొదటి బహుమతిగా బోయిని సరిత, స్వప్న, ద్వితీయ బహుమతి బోయిని సౌజన్య, సరిత, తృతీయ బహుమతి సురయిపల్లి పార్వతీ, సౌమ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, శ్రీనివాసచార్యులు, చంద్రప్ప, బసలింగప్ప, వెంకట్, శ్రీనివాస్‌గుప్త పాల్గొన్నారు.



ఆర్యవైశ్య ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

మేడ్చల్ టౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి కౌన్సిలర్ అమరం సరస్వతి ఆదివారం తన వార్డులో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఆమె నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, హంసరాణి, నవనీత తదితరులు పాల్గొన్నారు.